

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## టపాసుల గోడౌన్‌లు, తయారీ కేంద్రాలపై తనిఖీలు చేపట్టండి

- 48 గంటల్లోపు నివేదిక ఇవ్వాలని - అగ్నిమాపకశాఖ అధికారులకు ఆదేశం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 8, ప్రభాతవార్త** రానున్న దీపావళి పండుగ నేపథ్యంలో టపాసుల తయారీ కేంద్రాలు, గోడౌన్‌లను వెంటనే తనిఖీ చేసి, 48 గంటల్లోగా పూర్తి నివేదికను సమర్పించాలని అగ్నిమాపకశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బుధవారం ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలులో ఉన్నాయో లేదో సమగ్రంగా పరిశీలించాలని జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డికి కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో బాణాసంచా తయారీ, విక్రయ కేంద్రాలు, గోడౌన్‌లల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. తయారీ కేంద్రాల సమీపంలో పాఠశాలలు లేదా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలు లేకుండా చూసుకోవాలని, కేవలం లైసెన్సు పొందినవారే బాణాసంచా తయారీ, నిల్వలు నిర్వహించాలన్నారు. నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు.

## మాజీ ఉప రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలినిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని బుధవారం నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ వెంకటాచలం మండలం లోని స్వర్ణభారత్ ట్రస్ట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.

## వైయస్సార్ సిపి డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం, దగదర్తి మండలం, మనుబోలుపాడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ను బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గం ఇంచార్జ్, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు దృశ్యాలు వాళ్ళతో పూలమాలతో ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకోవడం జరిగింది. దగదర్తి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలినేని మహేష్ నాయుడు, మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10న రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**వెంకటాచలం, అక్టోబరు 8, ప్రభాతవార్త :** 10 వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున, వారి పర్యటన ను విజయవంతం చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. వెంకటాచలం మండలం లోని ఈదగాలి గ్రామంలోని విస్వసముద్ర బయో ఇధనాల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రానున్న దృష్ట్యా, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల తో కలసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి బిట్ 2 గ్రామం లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడి నుండి నంద గోకులం లైఫ్ స్కూల్, గోశాల, విస్వసముద్ర బయో ఇధనాల్ ప్లాంట్ ప్రాంతాలను పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయవలసిందిగా పోలీస్ అధికారులకు సూచించారు. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా, భాధ్యత తో నిర్వహించాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనూష, డిటిసి చందర్, ఆర్ అండ్ బి, విద్యుత్ ఎస్ ఈలు గంగాధర్, రాఘవేందర్, తదితర వివిధ శాఖల అధికారు లు పాల్గొన్నారు.



## కొండ బిట్రగుంటలో శీప్రసన్నుడి గరుడసేవ



**బిట్రగుంట, అక్టోబరు 8, ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్నవేంకటేశ్వరస్వామి కి మంగళవారం గరుడసేవ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. దాతల సహకారంతో జరిగిన ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ ప్రసన్నుడిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వాహనాధికారి రాధాకృష్ణ, మాజీ ధర్మకర్తలమండలి చైర్మన్ శ్రీరామ్మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 20905 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 73.408 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 100, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.954 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# 435 కోట్లు ఆటో వాలాలకు కేటాయించారు

### ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి







**బుచ్చి అక్టోబర్ 8 ప్రభాతవార్త** రాష్ట్ర ఆర్థిక పరిస్థితులలో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవన్ని ఆలోచించకుండా ఆటోవాలలకు ఒక్కొక్కరికి రూ. 15 వేలు చొప్పున అకౌంట్లు వేయడం జరిగిందని అన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలో ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు, ఎంకె లేవుట్ నుండి నారాయణాద్రి లేవుట్ వరకు భారీ స్దాయిలో ఆటో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాట్లాడుతు ముఖ్యమంత్రి ముందు చూపుతు ఆటో కార్మికులందరికి న్యాయం చేయాలని ఆయన రూ. రూ. 15 వేలు ఆటో కార్మికుల ఖాతాలు వేశారని తెలిపారు. అనంతరం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు ఆటో కార్మికులు ఇబ్బంది పడకూడదని ఒక్కొక్కరి అకౌంట్‌లో రూ. 15 వేలు వేయడం జరిగిందని చెప్పారు. ఉచిత బస్సు పెట్టినందు వల్ల ఆటో కార్మికులు నష్టపోకూడదని ఒక్కొక్కరి అకౌంట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ. 15 వేలు వేయడం జరిగిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని నెరవేరస్తు ముందుకు పోతుందని అన్నారు. మహిళలకోసం ఉచిత బస్సు ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. గతంలో ఉన్న రోడ్లు ఇప్పుడు ఉన్న రోడ్లు ఒక్కసారి గమనించాలని ఆమె కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామి నెరవేరుస్తు ముందుకు వెళుతున్నారని ఆమె ప్రశంసించారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, నాయకులు కమలాకర్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, ఎం.వి శేషయ్య, మోర్ల మురళీ, వింజం రామానాయుడు, వైస్ చైర్మన్ పుట్టా శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పటాన్ నస్రీన్, కౌన్సిలర్లు శ్రీదేవి, రాచూరు సత్యనారాయణ, మౌళి, యూత్ నాయకులు వింజ మహేష్‌నాయుడు, బుచ్చి రూరల్ బ్యాంకు అద్యక్షులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి, చింతం శ్రీనివాసులురెడ్డి, దొడ్ల కోదండరామిరెడ్డి, తిరువాయిపాటి నందకుమార్, ఇమ్మడిశెట్టి మల్లికార్జున, తాళ్ళ నరసింహస్వామి, కోవూరు మండల నాయకులు మల్లారెడ్డి, విడవలూరు, కొడవలూరు, కోవూరు నాయకులు పాల్గోన్నారు.

# వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్ల ద్వారా విలువైన సంపద

- రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 8, ప్రభాతవార్త** వ్యర్థాలను విలువైన సంపదగా మార్చేందుకు జిల్లాలో రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ 4.0పై పారిశ్రామికవేత్తలకు జిల్లా పరిశ్రమలశాఖ, పర్యావరణ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ప్రతిరోజూ 350 టన్నుల తడి, పొడి వ్యర్థాలను నెల్లూరు నగరపాలక సంస్థ సేకరిస్తుందని, ఈ వ్యర్థాలను రీసైక్లింగ్ ప్లాంట్ల ద్వారా విలువైన సంపదగా తయారు చేయవచ్చన్నారు. పారిశ్రామికవేత్తలందరూ రీసైక్లింగ్ యూనిట్ల స్థాపనకు ముందుకురావాలని, ప్రభుత్వపరంగా పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీలు, అనుమతులు సకాలంలో అందించి ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. రీసైక్లింగ్ ప్లాంట్ల ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. మన ప్రాంతమంతా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు.

◆ ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగానే సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థ రీసైక్లింగ్ పాలసీ 4.0 (2025-30)ను ప్రభుత్వం ఆమోదించినట్లు చెప్పారు. ఈ పాలసీ ద్వారా వ్యర్థాలను పునర్వినియోగం చేయడం, రీసైక్లింగ్ చేయడం ద్వారా వేస్ట్‌టువెల్త్ దిశగా రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. పరిశ్రమలు ఒకరి వ్యర్థాలను మరొకరి వనరులుగా వినియోగించుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సుమారు 85 లక్షల వరకు పేరుకుపోయిన చెత్తను క్రమక్రమంగా తొలగిస్తున్నట్లు చెప్పారు. ఈ చెత్త నుంచి ఐరన్, ప్లాస్టిక్, పేపర్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వేరు చేసి రీసైక్లింగ్ ప్లాంట్ల ద్వారా తిరిగి వినియోగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. జిల్లాలో పరిశ్రమలశాఖ, పర్యావరణ శాఖ, మున్సిపల్ కార్పొరేషన్, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పారిశ్రామికవేత్తలకు అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జిల్లాలోని పారిశ్రామికవేత్తలందరూ స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. తొలుత పరిశ్రమలశాఖ ద్వారా పారిశ్రామికవేత్తలకు రీసైక్లింగ్ యూనిట్లు, బయోడిగ్రేడబుల్ ప్లాంట్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ పరిశ్రమల ఏర్పాటుకు అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను ఇండస్ట్రీస్ జీఎం మారుతీ ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలు రీసైక్లింగ్ యూనిట్ల స్థాపనపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వై.ఓ.నందన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ అశోక్ కుమార్, పరిశ్రమలశాఖ అధికారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి జీఎస్‌టీ 2.0 ఫలాలు అందాలి

❖ జీఎస్‌టీ 2.0 సంస్కరణలతో దేశాభివృద్ధికి బాటలు ❖ కేంద్రం మన కోసం తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలు జీఎస్‌టీ 2.0 ❖ ప్రజలు నిత్యం ఉపయోగించే అన్నివస్తువులపై తగ్గిన రేట్లు
❖ ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు సారథ్యంలో నెలరోజులు అవగాహన కార్యక్రమాలు ❖ సామాన్యులకు జీఎస్‌టీ 2.0తో ఎంతో ప్రయోజనం
❖ మీ పరిధిలో ప్రతి ఒక్కరికీ జీఎస్‌టీపై అవగాహన కల్పించండి 16న కర్నూలులో జీఎస్‌టీపై ప్రధాని మోడీ సభ





**నెల్లూరు రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్‌టీ 2.0 సంస్కరణలు దేశాభివృద్ధికి బాటలు వేస్తాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జీఎస్‌టీ సంస్కరణలతో ప్రతి ఇంట్లో దీపావలి కాంతులు వెల్లివిరుస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన జీఎస్‌టీ 2.0 అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీఎస్‌టీ తగ్గింపుతో ప్రజలకు, వ్యాపారులకు కలిగే మేలును ఆయన వివరించారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి.. జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వుయ్ సపోర్ట్ జీఎస్‌టీ అనే బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ**

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు ఆదేశాలతో జీఎస్టీ పై ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించేలా జీఎస్‌టీ సంస్కరణలు చేపట్టిందన్నారు. ఈ విషయంలో ప్రధాని మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం జీఎస్‌టీపై దాదాపు 500 సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. 2017లో నాలుగు స్లాబులతో జీఎస్‌టీని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం.. దాన్ని మరింత సులభతరం చేస్తూ రెండు స్లాబులతో జీఎస్‌టీ 2.0 ను ప్రవేశపెట్టిందన్నారు. పేదలకు మరింత లబ్ధి చేకూరేలా తీసుకున్న నిర్ణయంతో దేశప్రజలకు దాదాపు 2 లక్షల కోట్ల మేర లబ్ధి కలుగుతుందని చెప్పారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వానికి 8,000 కోట్ల రూపాయల మేర నష్టం కలుగుతున్నా ప్రజా సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు జీఎస్‌టీని ప్రోత్సహిస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో వ్యవసాయం, చేతివృత్తులు, పర్యాటకం, ఆరోగ్యరంగం వంటి అన్ని కీలక రంగాలు దీనితో లాభపడుతున్నాయని వివరించారు.

❖ జీఎస్‌టీ 2.0 పై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ఇది ప్రతి ఒక్కరితో ముడిపడిన కార్యక్రమమని, ఇందులో ప్రజల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలన్నారు. ఎవరి పరిధిలో వారు.. వీలైనంత మందికి జీఎస్‌టీ 2.0పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరు మరో 10 మందికి అవగాహన కల్పిస్తే.. వారు మరికొందరికి అవగాహన కల్పించేలా చూడాలన్నారు. తమకు అందుతున్న మేలును వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. గతంలో ఆరోగ్య, జీవిత బీమా మీద 18% జీఎస్‌టీ ఉంటే ఇప్పుడు నుంచి పూర్తిగా తొలగించారని, ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్‌స్యూరెన్స్ తీసుకోవాలని సూచించారు. క్యాన్సర్ మందులు, ఇతర అత్యవసర మందులపై జీఎస్‌టీ ఇప్పుడు పూర్తిగా తొలగించడంతో ప్రజలకు మరింత అందుబాటులో ఉంటున్నాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఈ సంస్కరణలను స్వాగతిస్తూ, రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జీఎస్‌టీ అంశంపై 16న ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలులో పర్యటిస్తున్నట్లు వెల్లడించారు.

**జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ**

తమ ఆహ్వానం మేరకు అడిగిన వెంటనే జీఎస్‌టీ 2.0 అవగాహన కార్యక్రమానికి హాజరైన ఎంపీ వేమిరెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమానికి ఎంపీ అందించిన సహాయ సహకారాలను కొడియాడారు. జీఎస్‌టీ 2.0పై ఇప్పటికే క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు దశల వారీగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. జీఎస్‌టీ వల్ల ప్రజలకు ఎంతో లబ్ధి కలుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే తమ శాఖ తరఫున రేట్ల బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇందులో ప్రజలను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రంగాలవారీగా జీఎస్‌టీ లబ్ధిని ఆయన సభ ముందుంచారు. కార్యక్రమంలో జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్, ప్రోగ్రాం కన్వీనర్ కృష్ణమోహన్, మదీన వాచ్ అధినేత ఇంతియాజ్, ఏసీసీ రాష్ట్ర అధ్యక్షులు రంగయ్యనాయుడు, నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### చేజర్ల పరామర్శలు

**కోవూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండలం గంగవరం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు బుద్ధవరపు శివకుమార్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకుని ఇటీవల ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చారు ఈ మేరకు బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి శివకుమార్ ఆరోగ్య పరిస్థితి పై వాకబు చేసి ఆయన పరామర్శించారు. వెంట టిడిపి నాయకులు.. విజయ్ కుమార్ నరసింహారావు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు



### ప్రసన్న అన్నను అభినందించిన సాయి యశ్వంత్ రెడ్డి

**కోవూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దేవరం సాయి యశ్వంత్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ మేరకు సాయి యశ్వంత్ రెడ్డి బుధవారం మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లబిడ్డ ప్రసన్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కతో అభినందించారు తనపై నమ్మకం ఉంచి తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా సాయి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి కోవూరుమండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనుప రెడ్డి వైసీపీ వాలంటరీ విభాగం కార్యదర్శి కవరేగిరి ప్రసాద్ జనార్ధన్ చంద్రశేఖర స్వామి తదితరులు ఉన్నారు



### ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**కావలి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన కావలి రూరల్ మండలం, ఆముదాల దిన్నె పంచాయితీ పొలాలల్లో బుధవారం జరిగింది. కావలి ఒకటో పట్టణ పోలీసుల సమాచారం మేరకు కావలి మండలం,ఆముదాల దిన్నె గ్రామపంచాయతీ పొలాల్లో, జాతీయ రహదారికి పడమర వైపుగా ఒక తుమ్మ చెట్టుకు గుర్తుతెలియని సుమారు 50 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి తన చొక్కా తోనే ఉరి వేసుకొని ఉన్న దృశ్యాన్ని గ్రామస్తులు గుర్తించడం జరిగిందని తెలియజేశారు.చుట్టుపక్కల వారిని పిలిపించి విచారించగా ఆ వ్యక్తి జాతీయ రహదారి పై ఉన్న దాబాలో పనిచేసే నార్త్ ఇండియన్ అయి ఉండొచ్చని అను మానిస్తున్నారని తెలియజేశారు. మృతుడు ఒంటరిగా ఈ ప్రాంతానికి నడుచుకుంటూ రావడం అక్కడ కొందరు గమనించడం జరిగిందని తెలియజేశారు.మృతుని జేబుల్లో ఎటువంటి గుర్తించడానికి తగ్గ ఆధారాలు లేవని కేవలం ఒక ఖైని పొగాకు ప్యాకెట్ మాత్రమే ఉన్నదని తెలియజేశారు.వీడియోగ్రఫీ మరియు ఫోటోగ్రఫీ చేసిన అనంతరం మృతదేహాన్ని కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించడం జరిగిందని తెలియజేశారు.మృతుడిని గుర్తించిన యెడల వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.ఇనస్పెక్టర్,కావలి వన్ టౌన్ పీస్, సెల్.9440796312



### స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్రలో జిల్లా ఫస్ట్ కావలి మున్సిపాలిటీ

**కావలి, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కావలి మున్సిపాలిటీ జిల్లా మొదటి స్థానం సాధించి 2025 అవార్డు దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణకుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు మున్సిపాలిటీ శానిటేషన్ విభాగంలో స్వచ్ఛ కావలిగా చేసేందుకు అనేక నూతన పద్ధతులను అవలంబించడం జరిగిందని తెలియజేశారు. చెత్తపాయింట్ల వద్ద చెత్తవేయనియకుండా తులసిమొక్కలను ఏర్పాటు చేయడం సేకరించిన చెత్తను పందులు,ఆవులు చిందరవందర చేయకుండా డస్ట్ బిన్నులు ఏర్పాటుచేయడం సేకరించిన చెత్త నుండి ఎరువులు తయారుచేయడం వంటి కార్యాచరణను చేపట్టడం జరిగిందన్నారు.

### సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రూరల్ అధ్యక్షుడు గా బాలు రాంబాబు



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 8,ప్రభాతవార్త:** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రూరల్ అధ్య క్షుడిగా బాలు రాంబాబును నియమిస్తున్నట్లు, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షులు ఉల్లిపాయల శంకరయ్య తెలిపారు. బుధ వారం నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవన్ లో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూరల్ అధ్యక్షునిగా నియమించిన సంద ర్భంగా ఈ నియామక పత్రాన్ని అందజేస్తున్నామని పేర్కొన్నారు. సంఘం అభివృద్ధికి, బీసీల సంక్షేమానికి ఆయన చాలా కృషి చేయాలని కోరారు. రూరల్ నియో జకవ ర్గంలోని ప్రతి గ్రామంలో కమిటీలు, టౌన్ పరిధిలో ప్రతి డివిజన్ లో, డివిజన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన బీసీలకు కార్పొరేషన్ రుణాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దేశంలోనే ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలని కోరారు. ఈ సమావేశంలో టి.బాబు రెడ్డి, ఐ.రమేష్, వి.శ్రీనివాసులు, కే.దయాకర్, కె.వీరబాబు పాల్గొన్నారు.

### రేపు సర్వసభ్య సమావేశం ఎంపీడీవో

**కొడవలూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. జరిగే సర్వసభ సమావేశంలో వివిధ శాఖల అధికారులు హాజరు కావడం జరుగుతుంది. మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు తప్ప నిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సందేశాలను తెలియపరచవలసిందిగా కోరారు.



### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జియస్టీ 2పై విద్యార్థులకు అవగాహన




**రాపూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు సెంటర్‌లో వున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుద వారం సూపర్ జియస్టీ 2 మరియు సూపర్ సెవింగ్స్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ హనుమంతయ్య ఆధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. జియస్టీ 2 సంస్కరణల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో అవసరమైన వస్తువులు అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. ఈ జియస్టీ 2 విద్యారంగానికి, విద్యార్థులకు సూపర్ గిఫ్ట్‌గా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్యాపకులు సాయి కిరణ్, సుధావల్లి, పంచాయితీ సెక్రటరీ వి. క్రిష్ణ చైతన్య, విఆర్‌ఓ రాజేశ్వరీ, పలువురు ఆధ్యాకపకులు, విద్యార్థులు పాల్గోన్నారు.

### జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక

**విడవలూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండలంలోని ముదివర్తి పంచాయతీ చెలికల గ్రామానికి చెందిన సోడం బాలసుబ్రమణ్యం జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వావిళ్ళ జడ్పీహెచ్ఎస్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తూ కొత్త బోధన పద్ధతుల ద్వారా విద్యార్థులకు బోధిస్తూ ప్రభుత్వం వారిచే జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి ఉపాధ్యాయునిగా ఎన్నో ప్రశంసలు పొందడం, ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షలకు విద్యార్థులకు బోధిస్తూ ప్రభుత్వం వారిచే జిల్లా స్థాయి ప్రశ్నా పత్రాలు రూపకల్పనలో,పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన విజయ దీపిక పుస్తక రూపకల్పనలో కూడా పాల్గొనడం జరిగిందని తెలియజేశారు. ప్రస్తుతం దొరవారిసత్రం మండలంలోని జడ్పీహెచ్ఎస్ శ్రీ ధనమల్లిలో సోషల్ టీచర్ గా అంకితభావంతో పనిచేస్తున్నామన్నారు. అనంతరం అవార్డు గ్రహీత బలరామయ్య మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభను సాధించే విధంగా కృషి చేస్తున్న బాలసుబ్రమణ్యం కు త్వరలో ఢిల్లీ వారు గుర్తించడం జరుగుతుందని తెలియజేశారు.



### ఎమ్మెల్యేను కలిసిన ఆలయ చైర్మన్

**విడవలూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండలంలోని రామతీర్థం శ్రీ గంగా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అత్తిరాల సురేష్ కృష్ణ స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని నెల్లూరు నగరంలో ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ సురేష్ మాట్లాడుతూ ఆలయ పాలక మండల సభ్యుల సహకారంతో దేవాలయ అభివృద్ధికి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామన్నారు. మండల ఇన్చార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, నియోజకవర్గ టిడిపి నాయకులు ఆవుల వాసు, మండల ఉపాధ్యక్షులు ఆవుల రవీంద్ర, మాజీ మండల ప్రధాన కార్యదర్శి పొన్నాడి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



### పోషకాహార లోప నివారణకు శ్రీకారం

**వింజమూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త** ఆరోగ్యవంతమైన సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం పోషకాహార లోప నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోషక మాసంతో శ్రీకారం చుట్టారని స్థానిక ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.తేజస్విని పేర్కొన్నారు. బుధవారం పంచాయతీ పరిధిలోని నేరేడుపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బాలింతలు గర్భిణీలను ఉద్దేశించి సూపర్‌వైజర్ తేజస్విని మాట్లాడుతూ అంగన్‌వాడీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం అందే విధంగా గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు కృషి చేస్తామన్నారు. అలాగే మాతా శిశు మరణాలు తగ్గించడంతో పాటు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న బాలామృతంతో పాటు పలు రకాల పౌష్టికాహారాన్ని అందించి వారు ఆరోగ్యవంతంగా ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం గర్భవతులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు చంచల బాబు, చంద్రశేఖర్, అంగన్‌వాడీ కార్యకర్త కే.లీలావతి, హెల్త్ వర్కర్ చిన్నయ్య, ఆశా వాలంటరీ అరుణ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



### పాతదేవరాయపల్లిలో పోషణ్‌మా మాసోత్సవం

అనంతసాగరం, అక్టోబరు 8, ప్రభాతవార్త : మండలంలోని పాతదేవరాయపల్లి ఎస్సీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో పోషణ్‌మా మాసోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం.పద్మావతి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శిశువులు, చిన్నారుల ఆరో గ్యం, పోషణ, విద్య తదితర విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు పోషణమా కార్యక్ర మాన్ని నెలరోజులపాటు నిర్వహిస్తున్నారన్నారు. కావున శిశువుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఆయా కేంద్రాల పరిధిలోని ప్రజలకు అవగాహనా సదస్సులు నిర్వహించి పోషకాహారం తదితర విషయాలపై అవగాహన పెంచుతున్నారన్నారు. కావున ప్రజలు ఈ విషయాలను తెలుసుకొని చిన్నారుల, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడాలని, దేశానికి మంచి పౌరులను అందించాలని ఆమె కోరారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శారదమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు సి.హెచ్.పెంచలనరసమ్మ, ఎం.అనిత, ఎన్.లక్ష్మీదేవి,, హెల్పర్‌లు ఓబులమ్మ,గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### దేవిరెడ్డి సుదర్శనమ్మకు నివాళులర్పించిన నల్లపరెడ్డి

**ఇందుకూరుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త** ఇందు కూరుపేట మండలం సోమరాజుపల్లె గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి సీతారామిరెడ్డి సతీమణి దేవిరెడ్డి సుదర్శనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి ఉత్తర క్రియలు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి. ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు మవులూరు శ్రీనివాసులురెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు.



### రెడ్ క్రాస్‌లో అన్నదానం

**నెల్లూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరులోని రెడ్ క్రాస్‌లో అన్నదాన కార్యక్రమం జరిగింది. రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు యాలమూరి రంగారావు వారి తండ్రి, యాలమూరి రామచంద్రయ్య నాయుడు వర్ధంతి సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్ కుమార్‌రెడ్డి, సభ్యులు భయ్యా ప్రసాద్, తలసేమియా కో కన్వీనర్ ఎస్‌కే పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



### హెచ్‌ఐవీ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలు అందించండి - డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వలీ



నెల్లూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త -వైద్యం హెచ్‌ఐవీ ఎయిడ్స్ నియంత్రణకు వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న సిబ్బంది కృషి చేయాలని డీఎల్‌ఓ డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వలి పేర్కొన్నారు. నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలోని ఏఆర్టీ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఆర్టీ సెంటర్లో ఎన్జీవోలతో కోఆర్డినేషన్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్‌కు గురి కాకుండా ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు ఆ వ్యాధికి గురైన వారికి సకాలంలో మందుల పంపిణీ జరుగుతోందా లేదా పరిశీలించాలని వైద్యులకు సూచించారు. ఎన్జీవో సంఘాలు కూడా ఇలాంటి వారి పట్ల వ్యాధి నివారణ కోసం అంకితభావంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది శివ, కిరణ్, వరలక్ష్మి, ఏఆర్టీ కౌన్సిలర్లు, ఎన్జీవో , సిబ్బంది పాల్గొన్నారు.

### శాస్త్రోక్తంగా జంటనాగులు, నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన

**రాపూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ వినాయక స్వామి వారి ఆలయ ప్రాం గణంలో బుదవారం జంట నాగులు, నవగ్రహాల విగ్రహ ప్రతిష్టాపనా కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చ కుడు నాగ రాజు స్వామి ఆధ్వర్యంలో వేదపండితలు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు హోమలు నిర్వహించారు. అనంతరం జంట నాగులు, నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన భక్తి శ్రద్దలతో నిర్వహించారు. తదుపరి ఆలయం వద్ద శ్రీ వినాయక స్వామికి సిద్ది,బుద్దిలతో కలిసి కళ్యాణం నిర్వహించారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు కె.వి.రత్నం, పలువురు భక్తులు పాల్గోన్నారు.



### వైసీపీ ముఖ్య నేతలతో బుర్రా భేటీ




**కందుకూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై పార్టీ ముఖ్యనేతలతో స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశమైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట తప్పని మడిమతిప్పని నాయకుడు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి అన్ని వర్గాల ప్రజలకు పార్టీని చేరువు చేయాలని అన్నారు. గ్రామ వార్డు స్థాయిలో అన్ని విభాగాల నిర్మాణం పూర్తి చేసి ప్రజల వద్దకు పార్టీ అనే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ 15 నెలల కాలంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి కార్యక్రమం నియోజకవర్గంలో సంపూర్ణంగా అమలు చేయడం జరిగినదని జిల్లాలో కార్యక్రమాల్లో కార్యకర్తలను, నాయకులను భాగం చేసి పార్టీ బలోపేతం లో కూడా ముందు ఉన్నామని అదేవిధంగా స్థానికంగా కూడా పార్టీ నిర్మాణం పూర్తి చేసి రాబోయే అన్ని రకాల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ముఖ్య నాయకులతో సమాలోచన చేశారు. పార్టీ నిర్మాణం బలంగా ఉంటేనే అధికార పక్షం చేస్తున్న అవినీతిని ఎండగట్టి ప్రజలకు తిరిగి జగనన్న పరిపాలన అందించగలమని స్థానిక ఎమ్మెల్యే అన్ని రంగాలలో అవినీతి పాలు అయి ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్నారని ఇప్పుడు ఎన్నికలు జరిగిన నియోజకవర్గంలో పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. బలమైన క్యాడర్ కలిగిన పార్టీగా వైసిపి నియోజకవర్గంలో ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారు. కార్యకర్తలకు రాబోయే జగన్ 2.0 లో కార్యకర్తకు తగిన ప్రాధాన్యత గుర్తింపు కలిపిస్తానని జగన్ అంటున్నారని అన్నారు. ప్రతి మాటకు ముందు వెనక కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తామని అంటున్నారు. కరోనా లాంటి కట్టిన పరీక్షలు ఎదురైన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దానికి తోడు సంక్షేమాన్ని జోడించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. ఇచ్చిన మాటను జవదాటని జగన్మోహన్ రెడ్డి నోటి ద్వారా వస్తున్న కార్యకర్తల సంక్షేమం రాబోయే రోజుల్లో చూస్తారని కార్యకర్తలందరూ ఏ విధమైన ఒత్తిడిలకు కూటమి పెట్టే భయాలకు లోను కాకుండా నిలబడి పార్టీ నిర్మాణంలో పాలుపంచుకుంటూ బలోపేతం చేయాలని అన్నారు. అన్ని విభాగాలను గ్రామస్థాయి నుండి పై స్థాయి వరకు నిర్మాణం చేసి బలమైన జగనన్న సైన్యాన్ని నిర్మించాలని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. పార్టీ నాయకులు దీనిలో కీలక పాత్ర వహించి గ్రామ పట్టణ మండల నియోజకవర్గ స్థాయిలో పార్టీని ముందుకు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు ,తోకల కొండయ్య ,రావులకొల్లు బ్రహ్మానందం ,కె.సాంబశివరాజు ,గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, పాశం కొండయ్య అనుమోలు లక్ష్మీ నరసింహ, నోటి వెంకటేశ్వర రెడ్డి ,నన్నం పోతురాజు ,షేక్ రఫీ ,వేలిచెర్ల ధన కోటి ,చీమల వెంకటరాజా, ఉచ్చులూరి రవీంద్ర, బిల్లా రమణయ్య, పెన్నా కృష్ణయ్య కాపులురి కృష్ణ, నగళ్ళ నారయ్య, అప్పనబోయిన రాజేష్ ,గేరా మనోహర్ ,ఉప్పుటూరి నాగేశ్వరరావు, పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, కాపులూరి మధుసూదన్,యారమల నాగభూషణం, తుళ్లూరు ఆదిలక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి ,పులి రమేషు, కట్టా హనుమంతరావు, గుత్తా గోపి, ఇరపని అంజయ్య,షేక్ రహీమ్, తల్లపునేని గోపి, యడ్ల మాధవరెడ్డి, కానాల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### కాకాణి పూజిత ఆధ్వర్యంలో మహిళల మెరుపు ధర్నా

**- నెల్లూరు ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించిన మహిళలు**



నెల్లూరు క్రైం, అక్టోబర్ 8, ప్రభాతవార్త కాకా ణి పూజిత ఆధ్వర్యంలో బుధవారం మహి ళలు మెరుపు ధర్నా నిర్వహించారు. అనం తరం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాల యం ముందు నకిలీ మద్యం తయారీ దారు లపై చర్యలు చేపట్టాలని ధర్నా నిర్వహించి, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం మహిళలు సమర్పించారు. ఈ సందర్భంగా కాకాణి పూజిత మాట్లాడుతూ కల్తీ మద్యంతో అమాయకుల ప్రాణాలు బలి తీసుకోవడం అన్యాయమన్నారు. కూటమి ప్రభుత్వంలో ఊరూరా బెల్టు షాపులు, విచ్చలవిడిగా మద్యం పంపిణీ చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని, చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా చేస్తానని, మద్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చేశాడన్నారు. చంద్రబాబు పాలనలో మంచినీళ్ల కరువైన ప్రాంతాలలో కూడా, విచ్చలవిడిగా మద్యం లభ్యమవుతుందన్నారు. మద్యం ఎల్లవేళలా అందుబాటులో ఉండటంతో మహిళలు తీవ్ర వేధింపులకు గురికావడమే కాకుండా, తమ ఇంటి యజమానులను కోల్పోతున్నారు. కల్తీ మద్యం కాటుకు ఇంటి పెద్దలు బలి కావడంతో మహిళల జీవితాలు రోడ్డున పడుతున్నాయి. జగనన్న ప్రభుత్వంలో పారదర్శక విధానంతో ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం షాపులు నిర్వహించారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నా, మద్యం పాలసీపై స్కామ్ జరిగిందంటూ చంద్రబాబు ప్రభుత్వం దుష్ప్రచారం చేపట్టింది. జగనన్న ప్రభుత్వంలో లేని మద్యం స్కామును సృష్టించిన చంద్రబాబు, నేడు రాష్ట్రంలో జరుగుతున్న మద్యం స్కామ్ లపై ఏం సమాధానం చెబుతాడన్నారు. జగనన్న ప్రభుత్వంలో మద్యం షాపులు పరిమితి వేళల్లో అన్ని రకాల తనిఖీలతో నాణ్యమైన మద్యం విక్రయించారు. జగనన్న పాలనలో బెల్టు షాపులు లేకుండా, నకిలీ మద్యం తయారుకాకుండా "సెబ్" (స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో) అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసి కట్టడి చేశారు.కూటమి పాలనలో నేడు ప్రతి నాలుగు మద్యం బాటిళ్లలో ఒక నకిలీ మద్యం బాటిల్ ఉండటం దురదృష్టం అన్నారు. నకిలీ మద్యం వల్ల నెల్లూరు జిల్లాలో కూడా అనేకమంది బలికావడం కలచివేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని తాకట్టు పెడుతుంది.నేడు ఆంధ్ర రాష్ట్రంలోని మద్యం మాఫియా నెట్ వర్క్, పొరుగు రాష్ట్రాలకు కూడా విస్తరిస్తుంది.ప్రతినిత్యం ఎక్సైజ్ శాఖ దాడులలో వేలాదిగా నకిలీ మద్యం బాటిళ్లు గుర్తిస్తున్నారంటే, ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నకిలీ మద్యం తయారీపై, పటిష్ట చర్య లు తీసుకొని ఉక్కుపాదంతో అణిచివేయాలన్నారు. నకిలీ మద్యాన్ని అరికట్టడంతో పాటు, తయారీకి కారు కులైన వ్యక్తులు ఎంతటి వారైనా, కఠిన చర్యలు చేపట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా డిమాండ్ చేసారు.

### అరుణమ్మని కలిసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 8, ప్రభాత వార్త** నెల్లూరు జిల్లాలో ఇటీవల పదో న్నతిపై మండల పరిషత్ అభివృద్ధి అ ధికా రులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అధికారులు, జిల్లా ప్రజా పరిషత్ అధ్య క్షులు ఆనం అరుణమ్మని మర్యాద పూ ర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలి య జేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేకురేలాగా ప్రభుత్వ పథకాలను అందిచాలని, పారదర్శకంగా పనిచేయాలని, స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రోటోకాల్ తప్పని సరిగ్గా పాటించాలని సూచించారు.

### కండలేరులో 59.060 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు), అక్టోబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో బుదవారం ఉదయం నాటికి జలాశయంలో 59.060 టీయంసీల నీటిమట్టం నమెదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 3400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1160 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 150 క్యూసెకు,లో లేవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1350 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## నియోజకవర్గంలో ప్రతి ఒక్క గిరిజనుడుకి ఆధార్ కార్డు కలిగి వుండాలి



**మనుబోలు అక్టోబర్ 8 ప్రభాతవార్త :** సర్వే పల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహ న్‌రెడ్డి చొరవతో బుధవారం గిరిజ నులకు ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఆధార్ లేకుండా ఉండే గిరిజనులు ఉండకూడదని గురు,శుక్రవారం కూడా ఈ కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని పంచాయితీ కార్యదర్శి శ్రావణ్ కోరారు . మనుబోలు పంచాయితీకి దగ్గర ఉండే గ్రామాల్లోని గిరిజనులు కూడీ ఈకేంద్రాన్ని వినియోగించుకోవచ్చు అన్నారు. గిరిజనుల కోసం ఆదార్ కేంద్రాన్ని ప్రారంభించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో విఆర్ఓ నాగార్జునరెడ్డి, సర్పంచ్ కంచి పద్మమ్మ డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రత్యూష,సుబ్బలక్ష్మీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా కార్యాలయాల్లో దివ్యాంగులకు ఉద్యోగ నియామాకాల్లో రిజర్వేషన్ అమలు చేయాలి

**– నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్.కాలేషా**



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అన్ని మెప్మా కార్యాల యాలలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉద్యోగ నియామ కాలలలో దివ్యాంగుల రిజర్వేషన్ అమలు పరచాలని నెల్లూరు జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ప్రాజెక్టు డైరెక్టర్ బి. లీలారాణిని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ప్రధాన కార్యాలయం ద్వారా జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యులకు మాత్రమే సిటీ మిషన్ మేనేజర్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్స్ ప్రత్యేక చొరవతో విధులు నిర్వహిస్తున్నారు. దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపులు ఏర్పాటు చేసి వారికి కూడా ప్రభుత్వ పథకాలు, బ్యాంకు లింకేజీ రుణాలు ఇతరత్రా ప్రయోజనాలు కలిగే విధంగా పట్టించుకోవడం లేదన్నది సత్యం. జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగులకు కూడా సమాన అవకాశాలు కల్పించి వారిని కూడా చేయూతనందించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జీవోఎంఎస్ నెంబర్. 43 ప్రకారం దివ్యాంగులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ ఏ.పీ. మెప్మా మిషన్ డైరెక్టర్‌కి ఒక సర్కులర్ ను పంపించటం అది అన్ని జిల్లాలకు అమలు చేయమని ఆదేశించిన ఈ జిల్లాలో అటువంటి ప్రయత్నం ఏమి కనపడలేదు అని దివ్యాంగులు అనుకుంటున్నారు. కనుక తమరు ఒకసారి దివ్యాంగుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపులను ఏర్పాటు చేసే విధంగా సిటీ మిషన్ మేనేజర్‌లను ఆదేశించాలని కోరారు. ఆయన వెంట బాలాజీ ఉమామహేశ్వర లాల్, మహమ్మద్ తదితరులు ఉన్నారు.

### పాత వెల్లంటిలో 3.11 కోట్లతో సబ్‌స్టేషన్ ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

**– 24 గంటల కరెంట్ – 3 ఫేస్ సౌకర్యంతో 80 వేల మందికి కరెంట్ కష్టాలకు చెక్**

**– పొట్టేపాలెం కలుజు మీద బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభం**



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పాత వెల్లంటి గ్రామంలో రూ.3 కోట్లు 11 లక్షల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ నూతన సబ్ స్టేషన్‌ను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టిడిపి నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నేడు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్ ప్రారంభంతో పాత వెల్లంటి, కొత్త వెల్లంటి, గొల్లకందుకూరు, సజ్జాపురం, కందమూరు గ్రామాల ప్రజలకు ఇకపై కరెంట్ ఇబ్బందులు ఉండవని తెలిపారు. 24 గంటల విద్యుత్ సరఫరా మరియు త్రీ ఫేస్ కరెంటు సదుపాయాలతో మొత్తం 18 గ్రామాలు మరియు 1, 2, 12వ డివిజన్‌లలో సుమారు 80 వేల మందికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో త్వరలోనే పొట్టేపాలెం కలుజు మీద బ్రిడ్జి పనులు ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు పశుపోషకుల కృషి చేయండి

**– పశుసంవర్ధకశాఖ జేడీ కే.రమేష్ నాయక్**





**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** పాఠ్య ప్రణాళికలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న పాలిటెకినక్ విద్యార్థులు, మీ అనుభవాలను పశుపోషకులకు, రైతుల ఆదాయాభివృద్ధికి ఉపయోగపడేలా కృషి చేయాలని పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కే.రమేష్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం పశుసంవర్ధకశాఖ ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆయన ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు తమ పాఠ్యప్రణాళికలో భాగంగా 12 మంది విద్యార్థులకు తమ శాఖ ద్వారా వెటర్నరీ పోలీ క్లినిక్‌లో మూడు నెలల పాటు శిక్షణను అందించడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తయిన సందర్బంగా వారికి ధృవీకరణ పత్రాలను అందించామని వెల్లడించారు. పశువుల ప్రాథమిక వైద్యం, క్లినికల్ పరీక్షలు, వ్యాధి నివారణ టీకాలు వేయడం, పశు పోషణ, సంరక్షణ తదితర విభాల్లో వారు శిక్షణ పూర్తి చేసుకుని నైపుణ్యాన్ని సంపాదించారని తెలిపారు. అనంతరం ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.సోమయ్య మాట్లాడుతూ విద్యార్థులు పొందిన శిక్షణ రైతులకు ఉపయోగపడేలా, వారి ఆదాయం మరింత పెంచేలా సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో వైద్యులు డాక్టర్ ఎం.మాలకొండయ్య, డాక్టర్ జి.కృష్ణమూర్తి, వెటర్నరీ పాలీ క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుల ప్రతినిధులతో సమీక్ష సమావేశం



**ఉదయగిరి, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి తహసీల్దార్ కార్యాల యంలో బుధవారం అన్ని రాజకీయ నాయకుల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి ఏ.మురళి సమీక్ష నిర్వహి ంచారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఆయన కోరారు. ఈనెల 25న ఉదయగిరి సీతారా ంపురం మండలాలలో బూత్ లెవల్ అధికారులు ఏజెంట్లకు కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2002 ఎలక్ట్రోల్ జాబితాను 100శాతం వెర్ఫికేషన్ చేయడం జరిగిందని తెలిపారు. 2002 ఎలక్ట్రికల్ జాబితాలోని ఓటర్లు ప్రస్తుతం 2025 ఎలక్ట్రికల్ జాబితాలో 62 189 మందిగా ఉన్నారు. అలాగే 38.83 శాతం ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 8 మండలాల తహసీల్దార్లు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఎలక్షన్ ఆపరేటర్లు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్లు, వీఆర్వో ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ లో మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**సీతారామపురంఅక్టోబర్ 8, ప్రభాతవార్త :** సీతారామపురం అయ్యవారిపల్లి కి చెందిన కల్లూరి భరత్ కుమార్ రెడ్డి వివాహ రిసెప్షన్‌కి ఉదయగిరి నియోజకవర్గం వైస్సార్ సీపి ఇంచార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరై వధువరులని ఆశ్వరాదించి వివాహశుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం మండల వైయస్సార్ సీపీ కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి, జడ్పీటీసి చెరుకుపల్లి రమణారెడ్డి,చింతన బోయిన దుర్గా ప్రసాద్, చప్పిడి తిరుపతి రెడ్డి కొండా రాజగోపాల్ రెడ్డి, బసిరెడ్డి కృష్ణారెడ్డి, అక్కి భాస్కర్ రెడ్డి, కల్లూరి రమణారెడ్డి,రామిశెట్టి తిరుపతయ్య, బాలినేని మాబయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తర క్రియలకు హాజరైన మేకపాటి



**వింజమూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** వైసీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి వ్యవసాయ సలహాదారుడు రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బీసీ వ్యవసాయ విభాగ రాష్ట్ర కోఆర్డినేటర్ వింజమూరు వాసి కర్నా టి ప్రభాకర్‌రెడ్డి సతీమణి కర్నాటి అనురాధ దేవి ఉత్తర క్రియలకు బుధవారం ఉదయగిరి వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జీ మేకపాటి రాజ గోపా ల్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు విజయ డైరీ మాజీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి హాజరై ఆమె చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక నాయకులు జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి పల్లాల కొండారెడ్డి, రామిరెడ్డి రాజారెడ్డి, వైసీపీ యూత్ వింగ్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి బోయెల్ల పద్మజారెడ్డి, మలిరెడ్డి విజయ్ కుమార్‌రెడ్డి, వై. వెంకటేశ్వర్‌రెడ్డి, ఇతర వైసీపీ నాయకులు, అభిమానులు హాజరయ్యారు.

## పోషకాహారంతో ఆరోగ్యవంతమైన సమాజం



**వింజమూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** పోషకాహారమే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.తేజస్విని పేర్కొన్నారు. బుధవారం పంచాయతీ పరిధిలోని 5వ సచివాలయం పరిధిలో నిర్వహించిన రాష్ట్రీ య పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఈ సందర్బంగా గర్భవతులను, బాలింతలను ఉద్దే శించి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తేజస్విని మాట్లాడుతూ పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గర్భంలో శిశు ఎదుగుదల నుంచి శిశు జన్మించేంతవరకు ఆ తర్వాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో ఆరోగ్యంకు మేలు చేకూరుతుందన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తవు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తున్నామన్నారు. అయినప్పటికి రోజు వారి కూలీలుగా పని చేసే కుటుంబాలు పోషణ విషయంలో తగినంత శ్రద్ద చూపడం లేదన్నారు. ఇటువంటి కుటుంబాలకు పోషక మాసోత్సవాలలో పోషకాహారం అందించడమే లక్ష్యం అన్నారు. అలాగే పోషకాహార లోపంతో ఉన్న గర్భిణీలు, బాలింతలను గుర్తించి పౌష్టికాహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. బాలామృతం బాలమృతం ప్లస్ అందించే రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వైద్యులకు చూపించి వారు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పిల్లలకు ఆట పాటలు మాతృపోషణ తక్కువ బరువు ఎంతో పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లల వద్దకు వెళ్లడం కిశోర బాలికలకు ఆరోగ్య సూచనలు, అమ్మ పేరుతో మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మౌనిక, శిరీష, శారద, సంపద లక్ష్మీ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌ను సన్మానించిన కౌన్సిలర్లు



**ఆత్మకూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** ఆత్మ కూరు మున్సిపాల్టీకి రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర ఉత్తమ మున్సిపాల్టీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని కౌన్సిలర్లు బుధవారం మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా కమీషనర్‌తో కేక్ కట్‌చేయించారు .అనం తరం వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణాన్ని స్వచ్ఛంధ్ర ఉత్తమ మున్సిపాల్టీగా ఎంపికై రాష్ట్ర స్థాయిలో నిలవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో అన్ని విభాగాల మున్సిపాల్టీ కార్మికులు, కార్యాలయ సిబ్బంది ప్రతి ఒక్కరి కృషి వలన ఈ అవార్డు రావడంపై పట్టణ కౌన్సిలర్లతోపాటు ప్రజలందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఆత్మకూరు అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించిన తమ నేత మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ,కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, రాజశేఖర్, మహబూబ్‌బాషా, రమాదేవి, శివకోటారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, పిడికి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశానికి దరఖాస్తులు

**మర్రిపాడు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండలంలోని జవహర్‌నవోదయ విశ్వవిద్యాలయంలో 2026'27 విద్యాసంవత్సరంలో 9వ తరగతి , 11వ తరగతిలో ప్రవేశం పొందేందుకు అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ కె.పార్వతి తెలిపారు.అక్టోబరు 7నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు తేదీని పొడిగించారని ఆమె తెలిపారు. వివరాల కొరకు విద్యాలయ హెల్ప్ డెస్క్‌నెంబర్ 9346022106, 8985007588 లను సంప్రదించాలని ఆమె తెలిపారు. ఈఅవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఓటరు నమోదు అనేది నిరంతర ప్రక్రియ



**కోవూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటరు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని దీనిని దృష్టిలో పెట్టుకుని నాయకులు 18 సంత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేసేలా దృష్టి పెట్టాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలోబుధవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, స్ఫూర్తిరెడ్డి, గోపికృష్ణ, చంద్రశేఖర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ , ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, టీడీపీ, బీజేపీ, సీపీఎం, సీపీఐ, వైసీపీ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నీతి అయోగ్ బృందం చే అంగన్వాడీకేంద్రాలు పరిశీలన



**జలదంకి, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండలం లో రెండు అంగవాడి కేంద్రాలను మంగళవారం, బుధవారలలో నీతి ఆయోగ్ సెంట్రల్ బృందం పరిశీలించడం జరిగిందని వింజమూరు సీడీపీఓ పద్మజకుమారి తెలిపారు. జరిగినది. మంగళ వారం న జలదంకి బీసీ కేంద్రమును, బుధవారం న బ్రాహ్మహకాక ఎస్టి అంగన్వాడీ కేంద్రలను నీతి అయోగ్ ప్రత్యేక బృందం పరిశీలకులు తనిఖీ చేసి అంగన్వాడీ కేంద్రంలో ఉండవలసిన ప్రతేక వసతులు గురించి ఆరా తీసి వివరాలు నమోదు చేసారని పేర్కొన్నారు. అంగన్వాడీ పిల్లలుయొక్క ఎత్తులు బరువులు సరిగా నమోదు చేసినారా లేదా అని తనిఖీ చేసినారన్నారు. గర్భవతులు ,బాలింతలు, త్రీ సంవత్సరాల లోపు టిహెచ్ఆర్ పిల్లల గృహాలు మరియు ప్రీస్కూల్ పిల్లల గృహలను సందర్శించి వారికి అందిస్తున్న పోషకాహారము యొక్క నాణ్యత మరియు వినియోగించుకుంటున్న విధానం గురించి అడిగి తెలుసుకొని రికార్డు చేసుకొనుటకు జరిగినది. పిల్లలు మరియు తల్లులకు అంగన్వాడీ కార్యకర్త గృహసందర్శ చేసి అవగాహన కలిగించిన అంశాలు గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు., అంగన్వాడీ కేంద్రం నందు నమోదు కాబడిన లబిదారులు పోషణ ట్రాకర్. యాప్ నందు ఉండాలి అని చెక్ చేసి సంతృప్తి వ్యక్తం చేసినారు.ఈ బృందంలో సభ్యులు అరవింద్, వినోద్,ఎసీడీపీఓ షర్మిష్ట లు పాల్గొన్నారు.

## పీఎం,సీఎం, డిప్యూటీ సీఎంల పర్యటన జయప్రదం చేయండి



**నెల్లూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త –వైద్యం :** సూపర్ జీఎస్టీ– సూ పర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, సీఎం నారా చంద్ర బాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈనెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేయుచున్న నేపథ్యంలో పత్తి కొండ నియోజకవర్గ టీడీపీ నేతల తో సమీక్ష నిర్వహించిన జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు, జోన్ 5 ఇన్‌చార్జీ బీద రవిచంద్ర. పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, కూటమి పార్టీల నేతలు అందరూ సమన్వయంతో పని చేసి పీఎం, సీఎం, డిప్యూటీ సీఎంల పర్యటన, ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్‌ప్లాజా వద్ద జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



**బిట్రగుంట, అక్టోబరు 8, ప్రభాతవార్త :** బోగోలు మండలం చెంచులక్ష్మీ పురం గ్రామం నందు గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కొంతమంది పేడ పూసినటు వంటి ఘటన కు బాధ్యులు అయిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాల నేతలు పోలీస్ ఉన్న తధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గిరిజన సంఘాల నేతలు ఆధ్వర్యంలో బుధవారం కావలి డిఎస్ పి, రూరల్ సిఐ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరంఅని భారతీయ నాయకుల్లో ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఈ విధంగా అగౌరవపరచడం శోచనీయమని ఇటువంటి చేష్టలు చేసిన వారిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు.అంతకుముందు చెంచులక్ష్మీపురం లో పవిత్రత దెబ్బతిన్న అంబేద్కర్ విగ్రహం కు దళిత, గిరిజన సంఘాల నేతలు పాలాభిషేకం నిర్వహించారు. వినతి పత్రం అందించిన వారిలో గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి రవి, దళిత గిరిజన సంఘాల జేఏసీ నాయకులు తుమ్మ మస్తాన్, చల్లా మాధవి, సముద్రాల దావీదు, షేక్ సంధాని, గురునాథం, రవి, షేక్ రజియా, యోహాన్, ప్రభాకర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు

## తల్లికి వందనం వర్తించని అర్చకులు దరఖాస్తు చేసుకోండి

**మర్రిపాడు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల దేవాలయాల్లో అర్చకులుగా పనిచేస్తూ ప్రభుత్వం దగ్గర 10వేల రూపాయలు జీతం తీసుకుంటున్న వారికి ప్రభుత్వం మంజూరు చేసిన తల్లికి వందనం పథకం వర్తించకపోతే అలాంటివారు దరఖాస్తు చేసుకోవాలని మర్రిపాడు మండల తహసిల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. పూర్తి వివరాలను తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి తెలియజేస్తే ఉన్నతాధికారులకు తెలిపి పథకం వర్తింపచేసి నగదు తమ ఖాతాలో జమ చేసేలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని అర్చకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహనా సదస్సు



**అనుమసముద్రంపేట,అక్టోబరు8,ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండలంలోని అనుమసముద్రంపేట పంచాయతీలో పోషణ్‌మా కార్యక్రమాన్ని బుధ వారం అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈకార్యక్రమానికి సెక్టార్ సూపర్‌వైజర్ జి.కస్తూరి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు, గర్భవతులకు వివరించారు. బిడ్డకు తల్లిపాలను పట్టడం వలన వారికి ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇచ్చే సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత అవసరమన్నారు. తల్లిపాలను బిడ్డకు ఇవ్వడం వలన తల్లీ,బిడ్డకు అనుబంధం పెరుగుతుందన్నారు. రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కావున ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లిపాలను తప్పక పట్టాలన్నారు. చిన్న పిల్లలు తినే సమయంలో చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. అలా లేకపోతే బిడ్డకు డయేరియా, జలుబు, నులిపురుగులు తదితర క్రిములు చేరి వారి ఆరోగ్యం పాడవుతుందన్నారు. కావున చిన్నారులు చేతులు శుభ్రం చేసుకునేలా చూడాలన్నారు. శిశు ఆహారంలో చక్కెర, నూనె లు తక్కువగా ఉండేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె.ప్రసన్న, సి.హెచ్.రూతమ్మ, డి.పుష్పకళ, ఎస్.కె.జరింతాజ్, వి.నవనీత, టి.పద్మావతి, ఎం.రాధమ్మ , గర్భవతులు, బాలింతలు, కిశోరబాలికలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి వార్షికోత్సవం



**అనంతసాగరం, అక్టోబరు 8, ప్రభాతవార్త :** మం డలంలోని పడమటికంభంపాడు లో బుధవారం శ్రీ అభయాంజనేయస్వామి 6వ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆంజనేయస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్ర సాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కత్తి పెంచలయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ ) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు



**కందుకూరు,అక్టోబర్ 8 ప్రభాతవార్త:** ఈనెల 6వ తేదీన ఒంగోలులో నిర్వహించిన తైక్వాండో జిల్లా స్థాయి సెలక్షన్స్ లో పాల్గొని.. రాష్ట్రస్థాయి పోటీ లకు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులైన పీ.సార్థిక్ (అండర్ 14) ,జె.రేష్మి (అండర్ 17) , ఎస్కె. సాజిద్ (అండర్ 17) లు ఎంపిక య్యా రు.వీరు ఈనెల 11,12 తేదీలలో రేపల్లెలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ సంద ర్భంగా ఆ విద్యార్థులను బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు , కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## సాహిత్య మేధావి అడవి బాపిరాజు



**కావలి, అక్టోబరు 8, ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ ప్రభుత్వ శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయాధికారి బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్య సమర యోధుడు, రచయిత, కళాకా రుడు, నాటక కర్త అడవి బాపిరాజు 130వ జ యంతి కార్యక్రమం నిర్వహి ంచటం జరిగిం ది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బి.కోటే శ్వరి ,సామాజిక కార్యకర్త , గ్రంథాలయ పాఠకుల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు యం.మాలకొండారెడ్డి, రమణ కుమ్మర, సచివాలయం మహిళా పోలీసు యం.విజయ మరియు పాఠకులు పాల్గొని అడవి బాపిరాజు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులరించారు. ఈ సందర్భంగా యం.మాలకొండా రెడ్డి మాట్లాడారు అడవి బాపిరాజు రచించిన గోనగన్నారెడ్డి, తుఫాను, కోనంగి వంటి నవలలు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచాయి అని తెలిపారు. గ్రంథాలయాధికారి బొమ్మల కోటేశ్వరి మాట్లాడారు తెలుగు దేశమంతటా విస్తృతంగా ప్రచార ంలో ఉన్న బావా బావా పన్నీరు పాటను కూడా ఆయనే రచించడం జరిగిందని తెలియజేశారు. సన్నిహి తులు, సమకాలీన సాహితీవేత్తలు ఈయన్ని ముద్దుగా బాపి బావ అని పిలిచేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, స్థానిక ప్రజలు మరియు పాఠకులు పాల్గొన్నారు.

## డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిఎస్టి 2.0 పై ఎలోక్యూషన్ పోటీలు




**కావలి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నత విద్యాశాఖ డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అనుగుణంగా బుధవారం డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు, పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ ఆర్.వి. రమణయ్య, కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల సెక్రెటరీ దామిశెట్టి డాక్టర్ బాల సురేష్ బాబుల ఆధ్వర్యము నందు జిఎస్టి 2.0 పై ఎలోక్యూషన్ పోటీ నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం పై రాష్ట్రస్థాయిలో ప్రజలకు, వ్యాపారులకు అవగాహన చేపట్టడం కొరకు విద్యార్థిని విద్యార్థుల ద్వారా ఈ ఎలాక్యూషన్ పోటీని నిర్వహించబడింది. ఇంజనీరింగ్ విభాగంలో మొదటి బహుమతి శివ దీప్తి, రెండవ బహుమతి వైష్ణవి, మూడవ బహుమతి, ప్రజ్వల పాలిటెక్నికల్ విభాగంలో మొదటి బహుమతి సంధ్య, రెండవ బహుమతి పవన్ సాయి, మూడవ బహుమతి చేతన్ సాధించారు. బహుమతి ప్రధానము కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మరియు కళాశాల సెక్రెటరీ దామిశెట్టి డాక్టర్. సురేష్ బాబు ,అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టివి రావు గారు ,కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు , కళాశాల సెక్రెటరీ దామిశెట్టి. డాక్టర్ బాల సురేష్ బాబు , కళాశాల ఏవో. జి రమేష్ బాబు , డిప్లమా కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్ వి. రమణయ్య , కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్ , ఆల్ విభాగాలకు సంబంధించిన హెచ్ ఓ డి లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

